# మాదకద్రవ్యాల నిర్మూలన భవిష్యత్ బాధ్యత విద్యార్థులదే.

**-జగిత్యాల జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**





జగిత్యాల జూన్ 23 (వుదయం ప్రతినిధి) డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో జిల్లాలో ఉన్న విద్యా సంస్థలలో ఉన్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అందులో బాగంగా సోమవారం స్థానిక జిల్లా కేంద్రంలో గల మానస స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రాబోవు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే అని అన్నారు విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని నిషేధిత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్పీ సూచించారు డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడు చేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యా సంస్థలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందన్నరు మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉన్నాయి అధిక ఒత్తిడి నియంత్రణ కోసం మత్తు పదార్థాలను తీసుకోవద్దు అని సన్నిహితుల ఒత్తిడితో చెడు మార్గాల వైపు అడుగు వెయ్యరాదు అన్నరు డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని పేర్కొన్నారు సోమవారం ఇక్కడ తెలుసుకున్న విషయాలను స్నేహితులకు బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు అదే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూడాలని సూచించారు జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు అనంతరం మాదక ద్రవ్యల వినియోగం వల్ల కలిగే అనర్థలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు మేము డ్రగ్స్ తీసుకోము బంధుమిత్రులు చుట్టుపక్కల వారు స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి వారికి వివరిస్తాం " అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం డైరెక్టర్ శ్రీధర్ రావు స్కూల్ ప్రిన్సిపల్ రజిత ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ ట్రాఫిక్ నియమాలపై అవగాహన.

**సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ బాబు**

కోరుట్ల జూన్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పిఆర్బీఎం జూనియర్ కాలేజీలో కోరుట్ల పోలీస్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ బాబు విచ్చేసి డ్రగ్స్ పైన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వాటిని వాడటం వల్ల తీసుకోబోయే చట్టపరమైన చర్యలను విద్యార్థులకు వివరించడంతోపాటు డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను ఆర్థిక సమస్యల గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు డ్రగ్స్ కు సంబంధించిన కరపత్రాలను విద్యార్థులకు చూపిస్తూ అవగాహన కల్పించారు కోరుట్ల పట్టణాన్ని డ్రగ్స్ రైతు పట్టణంగా తీర్చిదిద్దడానికి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామచంద్రం కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్



కానిస్టేబుల్స్ విజయ్ సందీప్ రాజేష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల హామీలు వెంటనే అమలు చేయాలి.

**ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమల్ల రాములు.**

ఖానాపురం జూన్ 23 (వుదయం ప్రతినిధి) ఉద్యమకారుల హామీలను వెంటనే ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమల్ల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మండల ఫోరం అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కందికట్ల జయ పాల్గొని మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు, బస్ పాస్ లు రైలు పాసులతోపాటు తదితర హామీలను వెంటనే ప్రభుత్వం ముఖ్యమంత్రి అమలు చేయాలని రాష్ట్ర ఉద్యమకారుల తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల మండల ప్రధాన కార్యదర్శి కొత్త వెంకన్న, ఉద్యమకారులు బొమ్మెర భాగ్యలక్ష్మి, కందుల అఖిల్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం గోళ్ళ రాజేంద్రప్రసాద్

**-40 సార్లు రక్తదానం రాజేంద్రప్రసాద్**



వరంగల్ జూన్ 23 ( వుదయం ప్రతినిధి ) : అవసరం కోసం స్నేహం చేసే ఈ రోజులలో, డబ్బులు ఉంటేనే చెంతకు చేరే బంధువులు ఉన్న ఈ రోజులలో, మా ఇంటికి వస్తే ఏం తెస్తారు.. మీ ఇంటికి వస్తే ఏమిస్తారు అని ఎదురుచూసే ఈరోజుల్లో ఏమీ ఆశించకుండా ఒకరికి సాయం చేయడం అంటే ఆశ్చర్యంగానే అనిపిస్తుంది. అలాంటిది కనీసం పరిచయమైన లేని వ్యక్తుల కోసం అసలు చూసి కూడా ఉండని వ్యక్తుల కోసం సహాయం చేయడం అంటే మామూలు విషయం కాదు. అలాంటి ఇలాంటి సాయం కాదు ఋణమో తృణమో కాదు ఏకంగా ప్రాణదానం చేసినాడు వరంగల్ జిల్లా మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ . హైదరాబాద్ చిరంజీవి బ్లడ్ బ్యాంకులో 40వ సారి రక్తదానం చేశాడు. అసలు తానే రాజేంద్ర ప్రసాద్ అని తానే తమ వారికి ప్రాణదానం చేసినాడని రక్తదానం చేసినాడని పేషంట్లకు గానీ వారి బంధు మిత్రులకి గాని తెలియని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఒకసారి రక్తదానం చేస్తే ఆ రక్తం ముగ్గురికి ప్రాణం పోస్తుంది అని నిపుణులు చెబుతుంటారు. ఈ సందర్భంగా ఓ విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తాను చిన్ననాటి నుంచి సినీ నటుడు చిరంజీవి అభిమానిని అని చిరంజీవి ని ఆదర్శంగా తీసుకొని తాను రక్తదానం చేయడం, బంధుమిత్రులతో కలిసి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ప్రారంభించినట్లు తెలియజేశారు. ఇప్పటివరకు ఎన్నో రక్తదాన, అవయవదాన కార్యక్రమాలు నిర్వహించాము. ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. ఇప్పటికీ 40 సార్లు రక్తదానం చేశానని ఇకపై కూడా ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడు సిద్ధమే అంటున్నారు. ఇంకా ప్రజలలో రక్తదాన అవగాహన ఎంతో అవసరం ఉందన్నారు. చాలామంది తమకు, తమ బంధు మిత్రులకి ఆప్తులకు రక్తం అవసరం కలగగానే తనకి ఫోన్ చేసి రక్తం కావాలని అడుగుతుంటారని అలా వారి అవసరాలు తీరిన తర్వాత మళ్లీ ఎవరికి కూడా సహాయం చేయడానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ-యువకులు, ఆరోగ్యంగా ఉన్న అందరూ రక్తదానం చేయవచ్చు. రక్తదాతలు, రక్తదానం చేసేముందు అందుకు అవసరమైన అన్ని పరీక్షలు చేసుకుని రక్తనిధుల వారు రక్తం తీసుకుంటారు అని తెలియజేసినారు. రక్తదానం చేయడానికి ఏమీ సంకోచించవలసిన అవసరం లేదన్నారు. ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురికి ప్రాణదానం చేసిన వారము అవుతామన్నారు. ప్రాణదాత అని డాక్టర్ ను పిలుస్తుంటారు ఆ కోవకి చెందినవారు రక్తదాతలు అని కొనియాడారు. నేను చిరంజీవి ని ఆదర్శంగా తీసుకొని ఇన్నిసార్లు రక్తదానం చేయగలిగి ఎంతో మంది రక్తదానం చేయడానికి ఆదర్శంగా నేను అయినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. నా సేవలను గుర్తించిన ఎన్నో సంస్థలు, రక్తనిధి కేంద్రాలు నాకు రక్తవీర్ బిరుదు ఇచ్చినటువంటి స్వచ్ఛంద సంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. తమ బిడియాలని వీడి ఆపదలో ఉన్న వారికి సాయం చేయడానికి అందరూ ముందుకు రావాల్సిందిగా పిలుపునిచ్చినారు. ప్రతి మూడు నెలలకి ఒకసారి రక్తదానం చేయడం ద్వారా గుండె జబ్బులు మరియు ఇతర వ్యాధులు రాకుండా నివారించవచ్చునారు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మనము కూడా ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు.

# పర్వతగిరి జెడ్పి హెచ్ఎస్ విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన నిర్వహించిన.

**-మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి.**

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఐ. బి ప్రవీణ్.**

**-యువత డ్రగ్స్ ఆల్కహాల్ మారకద్రవ్యాల మత్తులో సిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకోవద్దు.**





పర్వతగిరి జూన్ 23 ( వుదయం ప్రతినిధి ) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ నిర్మిలన పై పర్వతగిరి మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి డ్రగ్స్, నిర్మూలనపై అవగాహనా కల్పిస్తున్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కు ముఖ్యఅతిథిగా పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్ హాజరైనారు. ఎస్ఐ బి ప్రవీణ్ నిర్మూలనకై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని వాటి భారీనా పడి బావి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్ అన్నారు డ్రగ్స్ మారక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిగణించిందన్నారు. దేశ అభివృద్ధిలో శోధక శక్తిగా నిలిచే యువత డ్రగ్స్ ఆల్కహాల్ మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారని అన్నారు దేశ అభివృద్ధిలో శోధక శక్తిగా నిలిచే యువత డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి దుర్వినియోగంలో యువత వినాశనకరంగా మారుతున్నది యువతపై ఉన్న ఆశలు, ఆకాంక్షలు కన్న కలలు విచ్చిన్నమై కుటుంబాలలో ఆనందకరమైన జీవితానికి అవరోధం కావడం శోచనీయమన్నారు. ఐరాస ప్రపంచ డ్రగ్స్ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరపాలని 1987 నుండి ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు సభ్యదేశాల ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేస్తూ మాదక ద్రవ్యాల మహమ్మారికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం, రవాణా వల్ల ఏర్పడే దుష్ఫలితాల పట్ల ప్రజలకు పౌరసమాజానికి అవగాహన చైతన్యం కలిగించడం ముఖ్య ఉద్దేశమన్నారు. జూన్ 26 న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందని, అందుకు గాను మండల కేంద్రంలో పి హెచ్ ఎస్ పాఠశా లలో విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో విద్యార్థుల అవగాహన సదస్సులో గాయపు. లింగారెడ్డి, జడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసంఘ్ పార్టీ స్థాపకుడు పూజ శ్యాం ప్రసాద్ ముఖర్జీ కి నివాళులర్పించిన బిజెపి నాయకులు.



పరకాల జూన్ 23 (వుదయం ప్రతినిధి): మాజీ కేంద్రమంత్రి, జనసంఘ్ పార్టీ స్థాపకుడు పూజ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆబలిదాన్ దివస్ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పట్టణ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారి ఆలోచనలు వారి స్ఫూర్తి నేటి యువతరనికి ఎంతో ఆదర్శనీయమైనవి, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశ ఐక్యత కోసం యువత పని చేయాలని అన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగాలు మరువ లేనివని వారిఆశయాలను కొనసాగించడమే వారికీ మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. పరకాల పట్టణంలోని ప్రతి బూతులలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో మొక్కలు నాటి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఆర్పీ జయంతి లాల్, మాజీ పరకాల మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, నాయకులు మారేడుగొండ భాస్కరాచారి, కుక్కల విజయ్ కుమార్, వెనిశెట్టి శారద, దంచనాదుల కిరణ్ కుమార్, కానుగుల గోపీనాథ్, కుంట మల్ల గణేష్, దాసరి వెంకటేశ్వర్లు, ముత్యాల దేవేందర్, మేకల ప్రవీణ్, తడక విక్రం,వనం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

జన్నారం, జూన్ 23(వుదయం విలేకరి) రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారని ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.... జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన కస్తులాపురి గంగా లక్ష్మి ఇంటి యందు శుభకార్యం నిమిత్తం ఆమె చిన్న కూతరు ఉప్పలవారు వనిత(35) అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లింగపూర్ గ్రామం నుండి రాగా, తల్లి గంగా లక్ష్మి, పెద్దకూతురు సంగీత చిన్న కూతురు వనిత(హేమలత) చిన్న కొడుకు గణేష్ తో కలిసి ఆదివారం రోజున కలమడుగు గ్రామంలోని బంధువుల ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా కలమడుగు గ్రామానికి చెందిన హనుమాండ్ల సత్తన్న అనే వ్యక్తి ఆటో ను అతి వేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుట వచ్చి వారిని ఢీకొట్టడంతో తల్లి గంగా లక్ష్మి కి ఎడమ కాలు విరగగా, చిన్న కూతురు అనిత(హేమలత) తలకు బలమైన గాయాలు కాగా గంగా లక్ష్మి కుమారుడు కస్తులపురి నరేష్ అనిత(హేమలత)ను కరీంనగర్ చందా న్యూరో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అనిత(హేమలత) సుమారు రాత్రి 9 గంటల సమయంలో మృతి చెందిందని, తల్లి గంగా



లక్ష్మి మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ మెడికల్ హాస్పిటల్ లో చేర్పించారని, ఇట్టి రోడ్డు ప్రమాదంలో సంగీత మరియు గణేష్ లకు ఎటువంటి గాయాలు కాలేదని తెలిపారు. కస్తులాపురి నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హనుమండ్ల సత్తన్న పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనుష తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలతో గిరిజనుల అభివృద్ధి

**డిటిడీఓ ఎస్ ఆర్ పి తెజావత్ గంగయ్య**



వరంగల్ జూన్ 23( వుదయం ప్రతినిధి ):గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గిరిజనులు అవగాహన కలిగి ఉండాలని,తద్వారా అభివృద్ధి సాధించవచ్చునని డిటిడీఓ ఎస్ ఆర్ పి తెజావత్ గంగయ్య అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని కొడ్తిమాట్ తండాలో సోమవారం ధర్తి ఆబాజం జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం , ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా గంగయ్య మాట్లాడుతూ గిరిజనుల ఆదాయ ఉత్పత్తి ,ఆర్థిక సాధికారత కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు . జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కింద ఆధార్ కార్డు నమోదు ,రేషన్ కార్డు ,నివాస ,కుల ధృవీకరణ పత్రాలు ,పిఎం మాతృవందనయోజన ,మిషన్ ఇంద్రధనుష్ ,ముద్రయోజన ,కిసాన్ క్రెడిట్ కార్డు ,ఆయుష్మాన్ భారత్ ,టిబి ముక్త అభియాన్ ,పిఎం జన్ ధన్ యోజన ,పీఎం విశ్వకర్మ యోజన, పిఎం కిసాన్ తదితర అంశాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈసమావేశానికి కొడ్తిమాట్ తండా పంచాయతీ కార్యదర్శి భానోత్ దివ్య ,వివిధశాఖల అధికారులు ,బ్యాంకు అధికారులు,మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపిటీసీలు , గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదా విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చండి.

**-బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్, జూన్ 23,(వుదయం ప్రతినిధి),గాజుల రామారం 125 డివిజన్ గాజుల రామారం గ్రామ చౌరస్తాలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉండి ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతులు, రవాణా వ్యవస్థలు అత్యంత కీలకమని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా లతో పాటు గాజుల రామారం చౌరస్తాలను అభివృద్ధి పరిచామని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన విద్యుత్ అధికారులను రోడ్డు పక్కకు స్తంభాలను మార్చకపోవడంపై అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడిన రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉండి అనేక ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే పక్కకు మార్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు



ఎం.లక్ష్మణ్, పి.యాదగిరి యాదవ్, పెంటయ్య, శివయ్య, గోవర్ధన్, సురేష్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

-ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి




నాగర్ కర్నూల్ జూన్ 23(వుదయం ప్రతినిధి) సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేశ్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బిన్ మహఫూజ్ మస్జిద్ ఆవరణలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పూల వ్యాపారి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ ఖాదర్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి ముఖ్యఅతిథిగా పాల్గొని పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. కులం మతం భేదాభిప్రాయం లేకుండా సమాజంలోని అన్ని వర్గాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలో ముందుకు వెళ్తున్నామన్నారు. నా జన్మదినం సందర్భంగా ఖాదర్ సామాజిక సేవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఉర్ రెహమాన్ , మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రమణారావు,ముస్లిం మత పెద్దలు సాదిక్ పాషా, హబీబ్ ఖాన్,సయ్యద్ రఫియుద్దీన్, షేక్ ఫరీద్ అహ్మద్, పి, అబ్దుల్లా ఖాన్, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ నిజాం, ఎద్దుల రాధాకృష్ణ, ఖాజా బాబా లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మదర్సా విద్యార్థులకు, పేద ముస్లిం లకు దుస్తులు పంపిణీ చేశారు.

# బిరుదు గోండు సేవా సంఘంలో మండల వాసులకు చోటు





జన్నారం,జూన్23(వుదయం విలేకరి) ఉట్నూర్ గిరిజన భవన్ లో ఆదివారం రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల సంఘ బాధ్యులు, కుల పెద్దలు, ఉద్యోగ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బిరుదు గోండు(తోటి) సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎన్నికలను నిర్వహించారు.రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షుడిగా పెందూరు ఆనందరావు, రాష్ట్ర అధ్యక్షులుగా మరసుకోల తిరుపతి ,ప్రధాన కార్యదర్శిగా తొడసం శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి గా జన్నారం మండలానికి చెందిన పెంద్రం రాజేశ్వరరావు, రాష్ట్ర సలహాదారుడిగా మండలానికి చెందిన మర్సు కోల రాజగోపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కుల పెద్దలు సూచించారు.

# పసుపు బోర్డు కార్యాలయాన్ని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ బిజెపి నేతలు



కోరుట్ల జూన్ 23 (వుదయం ప్రతినిధి) నిజామాబాదులో ఈనెల 29వ తేదీన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్న పసుపు బోర్డు కార్యాలయాన్ని సోమవారం సందర్శించిన భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గ వివిధ హెూదాల నాయకులు ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి భారతీయ జనతా పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు మెట్పల్లి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ చిట్నేని రఘు కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ భారతీయ జనతా పార్టీ నాయకులు మాడవేణి నరేష్ ఇందూరి తిరుమల వాసు సాగిడే మహేష్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం...

జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకోవద్దు...

జిల్లా సుపరెంటెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్





జగిత్యాల జూన్ 23 (వుదయం ప్రతినిధి) అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ప్రతి సంవత్సరం జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జిల్లాజిల్లా సుపరెంటెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత/విద్యార్థులు కలిసి కట్టుగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు ఈ కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా నాంది పలికినట్లైందన్నారు అనంతరం జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల వరకు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని విద్యా సంస్థలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా చేపడతామని స్పష్టం చేశారు యువతలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీ సిబ్బంది తో కలిసి "జాగ్రత్త!! మాదక ద్రవ్యాలు...మీ జీవితాన్ని నాశనం చేస్తాయి....డ్రగ్స్ కు నో చెప్పండి" అనే పోస్టర్లు రిలీజ్ చేశారు అనంతరం ఏర్పాటు చేసిన ఐ యామ్ అంటి డ్రగ్ సోల్జర్ అనే సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఎస్పీ ఇతర అధికారులు సిబ్బంది ఫొటోలు దిగారు ఈకార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు డిఎస్పి రఘు చందర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు సైదులు ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్ కరుణాకర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అన్నారం తైబజార్ వేలంలో అనేక అక్రమాలు...

అక్రమ జీతాల వసూళ్లకు పాల్పడిన వక్ఫ్ బోర్డు ఉద్యోగి ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు..




పర్వతగిరి జూన్ 23(వుదయం ప్రతినిధి): అన్నారం షరీఫ్ పంచాయతీ తై బజార్ వేలంలో అవకతవకలు జరిగాయని, వక్ఫ్ బోర్డు ఉద్యోగి బాషు మియా తన విధులను నిర్వర్తించకుండా తన జీతం వసూలు చేస్తున్నాడని ఆరోపిస్తూ పఠాన్ సద్దాం ఖాన్ అనే వ్యక్తి వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు చేశానని మీడియాకు తెలిపారు. తైబజార్ టెండరర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో టెండర్‌ను నమోదు చేయలేదని టికెట్ విక్రయాలు అధిక ధరలకు విక్రయిస్తున్న కూడా ప్రత్యేక అధికారి మరియు కార్యదర్శి టెండరర్‌కు సహకరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. స్పెషల్ ఆఫీసర్ పాకా శ్రీనివాసులు మరియు కార్యదర్శి మోహిన్ టెండర్ నియమాలు మరియు నిబంధనలను ఉల్లంఘించారని మరియు టెండరర్ నుండి లంచాలు తీసుకున్నారని ఫిర్యాదులో ఆరోపించాడు.

అధికారి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి గ్రామ పంచాయతీ డిపాజిట్ మరియు ఖర్చులపై విచారణ నిర్వహించాలనీ,అన్నారం షరీఫ్ దర్గాలో భద్రతా ఉద్యోగి అయిన బాషు మియా హాజరు మాత్రమే తీసుకుంటున్నాడని మరియు తన బాధ్యతలను నిర్వర్తించడం లేదని ఆరోపించారు. విధులను నిర్వర్తించడానికి బదులుగా తై బజార్ టిక్కెట్లను అమ్ముతున్నట్లు చూపించే ఫోటో యొక్క ఫోటోకాపీని సాక్ష్యంగా జత చేశానని బాషు మియాను తన పదవి నుండి తొలగించి, అతని స్థానంలో మరొకరిని నియమించాలనిఫిర్యాదుల్లో పేర్కొన్నట్లు తెలిపారు.

# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు...



కోరుట్ల జూన్ 23 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణం 22వ వార్డు మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్) సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ 22వ వార్డు మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ ఈ కార్యక్రమంలో మాడవేణి నరేష్ తో పాటు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు సాగిడే మహేష్ భారతీయ జనతా యువమోర్చా ఉపాధ్యక్షులు దమ్మ సంతోష్ రాగంశెట్టి సాయి కంఠం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సి ఎస్ సి కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభం



వరంగల్ జూన్ 23 ( వుదయం ప్రతినిధి ) : నల్ల బెల్లి మండలం మేడపెల్లి గ్రామంలో బొడ్రాయి దగ్గర మోటూరి సంజన ప్రశాంత్ దంపతులు ఏర్పాటుచేసినకామన్ సర్వీస్ సెంటర్ ని పంచాయతీ కార్యదర్శి ఉల్లెంగల అనిల్ లాంఛనంగా ప్రారంభించారు. కామన్ సెంటర్ లో ప్రజలకు లభించే పలు విషయాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఇందులో ఆధార్ కార్డు అప్డేట్ పాన్, కార్డు అప్లికేషన్స్, అన్ని రకాల ఇన్స్యూరెన్స్ , నేషనల్ పెన్షన్ స్కీం వంటి వాటిగురించి ప్రజలకు వివరించడం జరిగింది. నర్సంపేట నల్లబెల్లి మీసేవ , కామన్ సర్వీస్ సెంటర్లలో ఉండే సౌకర్యాలు మన మేడపెల్లి గ్రామంలో ప్రారంభించిన సర్వీస్ సెంటర్ లో ఉన్నందున మేడపల్లి రాంపూర్, గొల్లపల్లి, ఆసరవెల్లి కొండాపూర్, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సట్ల ఎల్ల గౌడ్, స్వామినాథ్, ఉపేందర్, వెంకన్న,అమరేందర్, రవి,సాంబయ్య, కృష్ణకుమర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి బాధ్యతలు స్వీకరించిన ఎఫ్డిఓ ఏం.రాంమోహన్



జన్నారం, జూన్ 23(వుదయం విలేకరి) జన్నారం ఎఫ్డిఓ గా ఎం రామ్మోహన్ పూర్తి బాధ్యతలను స్వీకరించారు. సోమవారం రోజున ఎఫ్డిఓ కార్యాలయంలో జన్నారం ఎఫ్డిఓగా బాధ్యతలను స్వీకరించారు. గత కొన్ని నెలలుగా నుండి ఖాళీగా ఉన్న ఎఫ్డిఓ కుర్చీ రామ్మోహన్ రాకతో భర్తీ అయింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎఫ్ డి ఓ రామ్మోహన్ కు జన్నారం ఇన్చార్జి రేంజ్ అధికారి సుష్మారావు, ఇంధనపల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ లు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎఫ్ డి ఓ మాట్లాడుతూ అటవీ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, అక్రమ కలప రవాణాకు అడ్డుకట్ట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, ఎఫ్ డి ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చాయ్ పే చర్చ...

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్



కోరుట్ల జూన్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం జోగిని పెల్లి గ్రామంలో రైతులతో కలిసి చాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ సందర్భంగా గ్రామ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ స్కూల్లో నిలువు దోపిడీ యాజమాన్యాల ఆగడాలు తల్లిదండ్రులు గుండెల్లో రైళ్లు



హుస్నాబాద్ జూన్ 23(వుదయం ప్రతినిధి): వేసవి సెలవులు ముగిసిన వెంటనే పాఠశాలల తలుపులు తెరిచాయి. కానీ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడూ తల్లిదండ్రుల గుండెల్లో ఆందోళనల రైలు పరుగెడుతున్నాయితమ పిల్లలు మంచి చదువు పొందాలని ఆశతో అప్పు సప్పు చేసి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, అవసరమైన పుస్తకాలతో పాటు స్కూల్ యాజమాన్యం సూచించిన స్టడీ మెటీరియల్ అని స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా ముద్రించిన పుస్తకాలు కొంటున్నారు. వీటి పై యాజమాన్యం తాము నచ్చిన రేట్లు వేస్తూ తల్లిదండ్రుల జేబులకు చిమ్ముతూళ్లేస్తోంది ప్రభుత్వ పాఠశాలలు వదిలేసి ప్రైవేట్ స్కూల్ లో చేరుస్తే, ఫీజులు వసూలు చేయడమే తప్ప తగిన సదుపాయాలు కల్పించడంలో స్కూళ్ల యాజమాన్యాలు విఫలమవుతున్నాయి. ప్లే గ్రౌండ్, మంచినీరు, మూత్రశాలలు, వంటి ప్రాథమిక వసతులే లేవు. తరగతి గదుల్లో విద్యార్థుల సంఖ్య మించిపోయినా, అదనపు ఉపాధ్యాయులు నియమించకుండా, పాత బల్లలకే కొత్త విద్యార్థులను కూర్చోబెడుతున్నారుస్కూల్లో అనుకోని సంఘటనలతో అగ్ని ప్రమాదం ఏర్పడితే తగిన చర్యలు తీసుకోవడానికి గాని స్కూలు చుట్టూ దానికి సంబంధించిన ఎలాంటి రక్షణ చర్యలు తీసుకునే విధమైన వసతులు లేకుండా ఉన్న ప్రాంతాల్లో స్కూళ్లను నడపడం ఒకేంత విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళన రేకిస్తూ ఉంటుంది.

ఎంత ప్రామాణ్యత కలిగిన స్కూల్లలో ఉన్న సెలబ్రిటీలు లీడర్లు కొడుకులు అగ్ని ప్రమాదాలకు గురవడం మనం చూసాం అయినప్పటికీ ఎవరు ప్రశ్నించకపోవడంతో వీటిపై ఎవరు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ప్రమాదం జరిగిన తర్వాత తీసుకునే చర్యల కన్నా ప్రమాదం జరగకుండా తీసుకునే చర్యలే ముఖ్యమని స్కూల్ యాజమాన్యాలు గ్రహించాలి.

ఈ పరిస్థితికి కారణం విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యం. ఎంఈఓ స్థాయి నుండి పై అధికారుల వరకు పాఠశాలలపై సరైన నిఘా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. తల్లిదండ్రులు చూస్తూ ఉండలేక, అధికారులను, ప్రజాప్రతినిధులను స్పందించాలని వేడుకుంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం చురుగ్గా స్పందించి, ప్రైవేట్ స్కూళ్ల దుర్మార్గాలపై చర్యలు తీసుకుంటే, బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ లు కోరుతున్నారు.

# స్పోర్ట్స్ స్కూల్స్ లో 4వ తరగతి విద్యార్థుల విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపిక...

జగిత్యాల జూన్ 23 (వుదయం ప్రతినిధి) తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో హకీంపేట్ కరీంనగర్ అండ్ అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్స్ నందు 4వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జిల్లాస్థాయి ఎంపికకు తేదీ 26 2025న స్వామి వివేకానంద మినీ స్టేడియం జగిత్యాలలో జిల్లా యువజన క్రీడల శాఖ జగిత్యాల ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నవి కావున మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి ఎంపికలకు తేదీ 26 2025 గురువారం రోజున ఉదయం 9 గంటలకు ధ్రువీకరణ పత్రములతో ఒరిజినల్ అండ్ జిరాక్స్ ఆధార్ కార్డ్ థర్డ్ క్లాస్ బోనఫైడ్ సర్టిఫికెట్ బర్త్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ థర్డ్ క్లాస్ ప్రోగ్రెస్ కార్డ్ తో పాటు ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని హాజరు కావలసిందిగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు

# విద్యుత్ షాక్ తో ఆవు మృతి



వెల్దండ జూన్ 23 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని పలుగు తండా రామావత్ రాములు కు చెందిన ఆవు వ్యవసాయ భూమి వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫారం దగ్గర కరెంట్ షాక్ కు గురై మృతి చెందింది దీంతో ఆవేదనకు గురయ్యాడు ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు

# స్థిరంగా పత్తి ధర..

ఖమ్మం, జూన్ 23(ఎ.ఎం.ఎస్): ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో సోమవారం మిర్చి, పత్తి ధరలు ఈ విధంగా ఉన్నాయి. క్వింటా ఏసీ మిర్చి ధర రూ. 13, 850, నాన్ ఏసీ మిర్చి ధర రూ. 9, 500 జెండా పాట పలికింది. అటు క్వింటా పత్తి ధర రూ. 7, 300 జెండా పాట పలికినట్లు మార్కెట్ కమిటీ సభ్యులు తెలిపారు. మార్కెట్ నడిచిన రోజుతో పోల్చితే ఏసీ మిర్చి రూ. 150, నాన్ మిర్చి రూ. 500 తగ్గగా. అటు పత్తి ధర మాత్రం స్థిరంగా కొనసాగుతుందని తెలిపారు.

# మృతుడి భౌతిక కాయానికి పూలమాల వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయపర్తి జూన్ 23 (వుదయం ప్రతినిధి ):మండలం, మొరిపిరాల గ్రామంలో, గ్రామ పంచాయతీ కారోబార్ పెద్దగోని నాగన్న తండ్రి పెద్దగోని కొమురయ్య ఈ రోజు ఆ నారోగ్యంతో మరణించగా,వారి పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరకడు వెంకటయ్య, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బ్లాక్అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, నంగునూరి అశోక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.